# స్పెయిన్, పోర్చుగల్ ట్రావెలాగ్

## – మల్లాది వెంకట కృష్ణమూర్తి



*(గత సంచిక తరువాయి)*

**"మనం వెళ్ళే** మ్యూజియంలో వీడియో కెమేరాలు, సిగరెట్ లైటర్స్, పెట్ ఏనిమల్స్, సెల్‌ఫోన్‌లు. సిగరెట్లు, గొడుగులు నిషిద్ధం. కాబట్టి అవి బస్‌లోనే ఉంచి దిగండి. పదకొండున్నరకి మీరు మళ్ళీ బస్‌కి చేరుకోవాలి" దీపక్ మాకు బస్ దిగే ముందు చెప్పాడు.

ఉదయం 9.40కి మా కోచ్ స్పెయిన్‌లో ఎక్కువమంది సందర్శించే మ్యూజియమైన మూసియో డెల్ ప్రాదోకి చేరింది. మమ్మల్ని రెండు బృందాలుగా విడగొట్టి ఎంట్రన్స్ టిక్కెట్స్ ఇచ్చారు. ఒకోటి 8 యూరోలు. ఆడియో సెట్స్ ఇచ్చి, అందరివీ పని చేస్తున్నాయో, లేదో మా గ్రూప్ గైడ్ పెట్రో పరీక్షించాడు. ఈ మ్యూజియం ఉదయం పదినించి రాత్రి ఎనిమిది దాకా తెరచి ఉంటుంది. 1 జనవరి, 1 మే, 25 డిసెంబర్ శెలవు దినాలు. ఇందులో మైనస్ 1, గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్‌లు ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో (0 ఫ్లోర్) 39 గదులు, పై ఫ్లోర్‌లో 40 నించి 72, 3 వ అంతస్థులో 73 నించి 94 ఉన్నాయి. 13వ నంబర్ గది మాత్రం లేదు. 1785లో ఈ భవంతిని నిర్మించారు. రాజు ఆరవ ఫెర్డినాండ్ తన భార్య ప్రోత్సాహంతో దీన్ని మ్యూజియంగా మార్చాడు. 1819లో దీన్ని ప్రజల కోసం తెరిచారు. అప్పుడు రాజులు సేకరించిన 1510 ప్రైవేట్ కలెక్షన్ మాత్రమే ఉండేవి. తర్వాత మిగిలినవి సేకరించారు. ఈ మ్యూజియంలో నేడు మొత్తం 8,200 డ్రాయింగ్స్, 7600 పెయింటింగ్స్, 4800 ప్రింట్స్, వెయ్యి శిల్పాలు, చారిత్రక డాక్యుమెంట్స్ ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లోని పెయింటింగ్స్ క్రీ.శ 1100 నించి 1910 దాకా ఫస్ట్ ఫ్లోర్‌లోని పెయింటింగ్స్ 1550 నించి 1810దాకా ఉన్నయి. జర్మన్, స్పేనిష్, ఇటాలియన్, బ్రిటీష్, ఫ్రెంచ్, ఫ్లెమిష్, డచ్ పెయింటింగ్స్ ఉన్నాయి. 19, 20 శతాబ్దాల్లో దీనికి మరమ్మత్తులు చేసారు.

సూట్లలో వచ్చిన వారు కోటుని విప్పి ఎంట్రన్స్‌లోని క్లోక్ రూంలో డిపాజిట్ చేసి లోపలికి వెళ్ళాలి. పక్కనే ఆడిటోరియం, లెక్చర్స్ గది, పుస్తకాల షాప్, కెఫే, గిఫ్ట్ షాపులు ఉన్నాయి. ఈ బిల్డింగ్ వెనకున్న చర్చ్ ఆఫ్ శాన్ జెరోనిమోలో 17వ శతాబ్దపు ముఖ్యమైన స్పేనిష్ పెయింటింగ్స్ ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో రాఫెల్, రూబెన్స్, గోయా, రిబెరా, ఎల్‌గ్రీకో, టిటియన్ మొదలైన అనేకమంది ప్రముఖ చిత్రకారులు గీసిన చిత్రాలున్నాయి. రూం నంబర్ 10లోని వెలాజ్క్వెజ్ గీసిన లాస్ మినినాస్ ఎక్కువమంది చూసే చిత్రం. రూం నంబర్ 10లో వెలాజ్క్వెజ్ గీసిన ది డ్రింకర్స్, 25 గదిలో క్రైస్ట్ వాషింగ్ ది డిసైపుల్స్ ఫీట్, 29లో రూబెన్స్ గీసిన ది త్రీ గ్రేసెస్, 32లో గోయా గీసిన ది ఫేమిలీ ఆఫ్ ఛార్ల్స్ -4 (ఇందులో గోయా కూడా ఉన్నాడు) 1808లో మేడ్రిడ్ తిరుగుబాటులోని క్రూరదృశ్యాలు గోయా పెయింటింగ్స్‌లో కనిపించాయి. అవన్నీ అతను స్వయంగా చూసినవని ఎక్కడో చదివాను. గోయా ఫ్రాన్స్‌కి వలసవెళ్ళి అక్కడే మరణించాడు. అతన్ని ఫాదరాఫ్ మొరాలిటీ అంటారు. ది డ్రౌనింగ్ ఆఫ్ డాగ్ పెయింటింగ్‌లో కుక్క మొహంలోని హావభావాలని గోయా హత్తుకునేలా గీసాడు. 55బిలో డ్యూరర్ సెల్ఫ్ పోర్ట్రెట్, 56 ఏ లో బాష్ గీసిన ది గార్డెన్ ఆఫ్ ఎర్త్‌లీ డిటైల్స్ 56 బిలో ఆంటొనెల్లో ద మెర్సినా, ది డెడ్ క్రైస్ట్ సపోర్టెడ్ బై ఏన్ ఏంజల్, మాంటెగ్నా గీసిన ది డెత్ ఆఫ్ ది వర్జిన్, రూబెన్స్ గీసిన సిన్ ఇన్ మేకింగ్, ఫౌంటెన్ ఆఫ్ ది గార్డెన్ ఆఫ్ ది ఎర్త్లీ డిలైట్స్ బాష్ గీసిన టేబిల్ ఆఫ్ ది సెవెన్ డెడ్లీ సిన్స్ మొదలైనవి చూసాం. ఈ ఆఖరిది బ్రహ్మకుమారీస్ గీసిన చిత్రానికి స్ఫూర్తి

అనిపించింది. కళమీద ఆసక్తి ఉన్న వారికి ఇవన్నీ అద్భుతమైన చిత్రాలు. అనేక శిల్పాలని కూడా చూసాం. అదో కళాప్రపంచం. చాలామంది యూరోపియన్ సందర్శకులున్నా అంతా నిశ్శబ్దంగా ఉంది. నిజానికి మాకు ఇచ్చిన సమయంలో ఒక్క ఫ్లోర్ కూడా పూర్తిగా చూడలేం. మేము డాలర్లు తీసుకెళ్ళాం. యూరోలు తప్ప డాలర్లు చెల్లవని తెలిసాక దీపక్ నించి పది యూరోలు అప్పు తీసుకుని ఓ స్టిల్ లైఫ్ పెయింటింగ్‌ని కొన్నాం.

ఆ రోజుల్లో పెయింటర్స్‌కి గౌరవం ఎక్కువ. రాజులు వారిని తమ మిత్రులుగా చేసుకునేవారు. హై సొసైటీలో వారికి ప్రవేశం ఉండేది. రాజు నాలుగో ఫిలిప్‌కి కళల మీద ఆసక్తి ఉండేది.

మ్యూజియంలోని బాత్‌రూంలని ఉచితంగా ఉపయోగించుకోవచ్చని గైడ్ పెడ్రో చెప్పాడు. అతనితోపాటు బయటకి వచ్చాం. ఇంకా రాని మా సహచరుల కోసం వేచి చూస్తూ, మ్యూజియం ఎదురుగా ఉన్న పార్క్‌లో కూర్చున్నాం. మ్యూజియానికి ఎదురుగా రోడ్ మధ్యలోని పొట్టి స్థంబం 2 మే 1808లో నిర్మించారని పెడ్రో చెప్పాడు. అతనితోపాటు బయటకి వచ్చాం. ఇంకా రాని మా సహచరుల కోసం వేచి చూస్తూ, మ్యూజియం ఎదురుగా ఉన్న పార్క్‌లో కూర్చున్నాం. మ్యూజియానికి ఎదురుగా రోడ్ మధ్యలోని పొట్టి స్థంబం 2 మే 1808లో నిర్మించారని పెడ్రో చెప్పాడు. దీపక్ రోల్ కాల్ తీసుకుని, అందర్నీ లెక్కపెట్టుకున్నాడు. అంతా వచ్చామని రూఢీ చేసుకున్నాక బస్ ఎక్కాం. మా బస్ తూర్పు నించి పడమరకి రాయల్ పేలస్ వైపు బయలుదేరింది.




నెపోలియన్ 1808లో మేడ్రిడ్ మీద దాడి చేసినప్పుడు నాశనం చేసిన చోట నాల్గవ ఫిలిప్ ఓ పార్క్‌ని, కృత్రిమ సరస్సుని నిర్మించాడు. దారిలో ఆ విశాలమైన పార్క్‌ని దీపక్ బస్‌లోంచే చూపించాడు. చాలామంది ఎలక్ట్రిక్ సైకిల్స్ వాడటం కనిపించింది. 20వ శతాబ్దంలో పునర్నించిన పురాతన గోథిక్ చర్చ్‌ని, ఎడమ వైపున్న చారిత్రత్మక రిడ్జ్, పేలస్ హోటల్స్‌ని కూడా బస్‌లోంచి చూపించాడు. దారిలో ఇంకా సిటీ హాల్, విశాలమైన పాత పోస్ట్ ఆఫీస్, బేంక్ ఆఫ్ స్పెయిన్ బిల్డింగ్, పన్నెండు కిలో మీటర్ల పొడవైన ప్రాదో వాక్ వే కనిపించాయి. విశాలమైన రోడ్‌కి అటు, ఇటు యూరప్‌లో ప్రతీ నగరంలో కనిపించే యూరోపియన్ బాల్కనీలు గల పురాతన బరోక్ భవంతులు కనిపించాయి. మన చర్మం రంగు వాళ్ళు రోడ్ల మీద చాలామంది కనిపించారు. బస్ స్టాప్‌లో లేడీస్ సిగరెట్లు తాగుతున్నారు. నా చిన్నప్పుడు సర్కస్‌లో చూసిన, ఒకే చక్రంగల సైకిల్‌ని తొక్కే మనిషి కనిపించాడు. పేవ్‌మెంట్స్ మీద, గొడుగుల కింద బల్లలు, కుర్చీలు ఉన్నాయి. చాలామంది ఎలక్ట్రిక్ సైకిల్స్ వాడటం కనిపించింది. 20వ శతాబ్దంలో పునర్నించిన పురాతన గోథిక్ చర్చ్‌ని, ఎడమ వైపున్న చారిత్రాత్మక రిడ్స్, పేలస్ హోటల్స్‌ని కూడా బస్‌లోంచి చూపించాడు. దారిలో ఇంకా సిటీ హాల్, విశాలమైన రోడ్‌కి అటు, ఇటు యూరప్‌లో ప్రతీ నగరంలో కనిపించే యూరోపియన్ బాల్కనీలు గల పురాతన బరోక్ భవంతులు కనిపించాయి. మన చర్మం రంగు వాళ్ళు


రాయల్ పాలెస్


ప్రాదో మ్యూజియం ఎంట్రన్స్

రోడ్ల మీద చాలామంది కనిపించారు. బస్ స్టాప్‌లో లేడీస్ సిగరెట్లు తాగుతున్నారు. నా చిన్నప్పుడు సర్కస్‌లో చూసిన, ఒకే చక్రంగల సైకిల్‌ని తొక్కే మనిషి కనిపించాడు. పేవ్‌మెంట్స్ మీద, గొడుగుల కింద బల్లలు, కుర్చీలు ఉన్నాయి. చాలామంది లంచ్ చేస్తూ కనిపించారు.

మా కోచ్ రాయల్ పేలస్ ముందు ఆగింది.

మొదట్లో ఇది మూరిష్ రాజుల పేలస్. 1734లో ఇది కాలిపోయింది. కింగ్ ఐదవ ఫిలిపె స్పేనిష్ రాజకుటుంబాల అధికారక నివాసం కోసం 1735లో దానిమీద రాయల్ పేలస్ నిర్మాణాన్ని ఆరంభించాడు. 1764లో కింగ్ మూడవ ఛార్ల్స్ దీనిలో తొలిసారిగా నివాసం ఉన్నాడు. కింగ్ పదమూడవ ఆల్ఫోన్సో ఆఖరుగా నివశించాడు. ఇది 14,50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 3,418 గదులున్నాయి. దీని లోపలి భాగం కళాసంపదకి ప్రఖ్యాతి చెందింది. అనేకమంది ప్రముఖుల చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

యూరప్‌లో నేటికీ ఉపయోగించే అతి పెద్ద రాయల్ పేలస్ ఇది. ఇప్పుడు దీన్ని ప్రభుత్వ సమావేశాలు, ఉత్సవాలకే వాడుతున్నారు. దీని సందర్శకులు కేవలం కొన్ని గదులని మాత్రమే చూడగలరు. కొన్ని నెలలకోసారి దీన్లో సందర్శకులు చూసే మార్గాన్ని (గదులని) మారుస్తూంటారు. ప్రవేశ రుసుము 13 యూరోలు. కొన్ని సందర్భాల్లో ప్రవేశం ఉచితం.

మాకు ఆడియో సెట్స్ ఇచ్చారు. పేలస్ గైడ్ అన్నీ పని చేస్తున్నాయో లేదో చెక్ చేసాక లోపలకి నడిచాం. గైడ్ చెప్పాడు.

"మీకు కనపడే మెట్లని 1789లో సింగిల్ మార్బుల్ పీస్‌తో నిర్మించారు. మొదటి మెట్టుకి అటు యిటు రెండు సింహాల బొమ్మలని చూడండి. దీన్ని గ్రాండ్ స్టెయిర్‌కేస్‌గా పిలుస్తారు. ఈ గదిలో ఉన్నది మూడవ ఛార్ల్స్ విగ్రహం. ఫస్ట్ ఫ్లోర్‌లో ఇలాంటి విగ్రహమే నాల్గవ ఛార్ల్స్‌ది ఉంది. గది నాలుగు మూలల్లో ఓవల్ షేప్‌లో వాటర్, ఎర్త్, ఎయిర్, ఫైర్ సింబల్స్‌ని చూడండి. రాయల్ లైబ్రరీ కూడా కింది ఫ్లోర్‌లోనే ఉంది. ఇసబెల్ -1 ఆఫ్ కేస్టిలీకి చెందిన ది బుక్ ఆఫ్ అవర్స్ ఇక్కడి అరుదైన పుస్తకం. ముఖ్యమైన మేప్‌లు కూడా ఉన్నాయి. వాటిలో ప్రపంచంలో అనేక చోట్ల వున్న వీరి కాలనీల వివరాలు ఉన్నాయి. రెండవ ఫిలిపె కాలంలో ఇక్కడ రాయల్ ఫార్మసీ ఉండేది. ఇప్పటికీ అది కొనసాగుతోంది. రాయల్ ఆర్మరీ గదిలో పదమూడవ శతాబ్దం నించి ఆయుధాలు ఉన్నాయి."

గైడ్ చెప్పేది వింటూ అతని వెనకే నడిచాం.

మొదటి అంతస్థులో గార్డ్ రూం, కింగ్ ఛార్ల్స్ -3 అపార్ట్‌మెంట్స్, క్వీన్స్ అపార్ట్‌మెంట్స్, బేంక్వెట్ హాల్, థ్రోన్ గది, పిల్లల గది, సంగీత పరికరాల గది, రాయల్ ఛాపెల్, ఏంటర్ రూం మొదలైనవి ఉన్నాయి. మూడో అంతస్థులో లంచ్ రూం ఉంది. రాజుగారికి భోజనాన్ని నలుగురు రుచి చూసాకే పెట్టేవారు. ఇంకా వ్యక్తిగత సంభాషణ గది, డిన్నర్ రూం, నాల్గవ ఛార్ల్స్ సేకరించిన గడియారాల గది, కేస్పరినా డ్రస్ చేసుకునే రోకో స్టైల్ గది (ఇందులో సిల్క్, సిల్వర్‌తో గోడలకి ఎంబ్రాయిడరీ చేసారు) మూడవ ఛార్ల్స్ సెలూన్, (దీని సీలింగ్ మీద ఫ్రెస్కోలో 'నేను లూయిస్ మనవడిని' అని రాసి ఉంది) పోర్స్‌లిన్ గది. మూడవ ఛార్ల్స్ పోర్స్‌లిన్ కళని స్పెయిన్‌కి పరిచయం చేసి పోర్స్‌లిన్ ఫేక్టరీని స్థాపించాడు. 'గాడ్ ఆఫ్ వైన్' లాంటి పెయింటింగ్స్‌ని వాటి మీద ముద్రింపచేసాడు. 60 మంది కూర్చుని తినగలిగే పెద్ద డైనింగ్ గల యెల్లో రూం, పోలో గుర్రాలు కొరడాలు, పోల్స్, గుర్రపు స్వారీ సామాను, ట్రోపీలు గల పోలో రూం, ఇండియాని కనుక్కోడానికి కొలంబస్‌కి డబ్బిచ్చిన రాణి ఇసబెల్లా పాలరాతి విగ్రహం, పక్కనే ఆమె భర్త రెండవ ఫెర్డినాండ్ విగ్రహం ఉన్నాయి. ప్రతీ గది సీలింగ్‌కి ఫ్రెస్కోలున్నాయి. రాయల్ వెడ్డింగ్ జరిగే కోర్ట్‌యార్డ్, వాల్ టు వాల్ డెకొరేటివ్ కార్పెట్స్, ఆనాటి సాధారణ జనజీవన విధానాలని తెలిసే మేరియా గీసిన చిత్రాలున్న గది (అప్పట్లో దేవతలు, రాజులు, సంపన్నుల చిత్రాలని మాత్రమే గీసేవారు. కాబట్టి ఇవి అరుదైన చిత్రాలు) హాల్ ఆఫ్ ఎంబాసిడర్స్, ఆఖరి గది క్రౌన్ రూం. నెత్తిన ఈకలు గల రెడ్ ఇండియన్ ఫ్రెస్కోలు సీలింగ్‌కి ఉన్నాయి. 1991లో ఇక్కడే మేడ్రిట్ కాన్ఫరెన్స్‌లో ఇజ్రాయిల్, పాలస్తీనా మధ్య పీస్ ట్రీటీ మీద


మా టూర్ మేనేజర్ దీపక్

సంతకాలు చేసారు. ఇలాంటి పేలస్‌లు చూడటానికి రోజులు పడుతుంది. రెండు గంటల సమయం సరిపోదు.

అక్కడున్న బుట్టలో ఆడియో సెట్స్‌ని పడేసి రెండు గంటలకి బయటకి వచ్చాం.

"ముప్పావు గంట మీకు లంచ్ టైంగా ఇస్తున్నాను. సరిగ్గా రెండుం ముప్పావుకి మీరు బస్‌లో ఎక్కాలి. పీజా తీసుకోవద్దు. దాని బేస్ బావుండకపోవచ్చు" దీపక్ మాకు చెప్పాడు.

మా బృందంలో ఒకరు మనీ ఎక్స్చేంజ్ చేసుకున్నారని తెలిసి, వారిని అడిగి రాయల్ పేలస్ పక్కన సోల్ సర్కిల్‌లో డాలర్స్‌ని ఎక్స్చేంజ్ చేసుకున్నాను. 500 డాలర్స్‌కి 317.50 యూరోలు వచ్చాయి. బయట కనపడ్డ ఓ స్ట్రీట్ ఫుడ్ స్టాల్స్‌లో వెజిటేరియన్ ఐటమ్స్ కోసం వెదికితే ఓ స్టాల్ పన్నెండు యూరోలకి పీటా బ్రెడ్, ఫలాఫల్, కోక్ లైట్ దొరికాయి. మరో ఇండియన్ గ్రూప్‌కి చెందినవారు అక్కడే తారసపడ్డారు. పేవ్‌మెంట్ మీద సైనికుడిలా డ్రస్ చేసుకుని చేతిలో బొమ్మ తుపాకీతో కదలకుండా విగ్రహంలా నిలబడ్డ అడుక్కునేవాడు కనపడ్డాడు. తర్వాత ట్రిప్ అంతా ఇలాంటి రకరకాల అడుక్కునేవాళ్ళు చాలామంది అనేక వేషాల్లో తారసపడ్డారు.

మూడు గంటలకి బస్‌లో ప్రాచీన నగరం టొలెడోకి బయల్దేరాం. మా బస్ రెండు పొడుగాటి టన్నల్స్ దాటి ఫోర్‌లేన్ రోడ్లోకి వచ్చింది.

"ప్రతీ నాలుగున్నర గంటలకి బస్ డ్రైవర్స్ తప్పనిసరిగా అరగంట ఆపి విశ్రాంతి తీసుకోవాలి. ఆ తర్వాత రెండు గంటలు ప్రయాణించాక ఇరవై నిమిషాలు మళ్ళీ విశ్రాంతి తీసుకోవాలి. బస్‌లోని టేకో మీటర్లో ఇవన్నీ నమోదవుతాయి. అధికారులు ఎప్పుడైనా చెక్ చేయచ్చు. కాబట్టి ఇరవై ఎనిమిది రోజులు డ్రైవర్ ఆ డేటా తొలగించకూడదు" దీపక్ చెప్పాడు.

ఎవరో ఏర్పాట్లు బాలేదని, తను క్రితంసారి వెళ్ళిన థామస్ కుక్‌లో బావుందని అంటే, దీపక్ జవాబు చెప్పాడు.

"కేసరీ, థామస్ కుక్ సర్వీస్‌తో పాటు ఛార్జెస్‌ని కూడా పోల్చండి. వాళ్ళు మాకంటే చాలా ఎక్కువ తీసుకుంటారు."

నాలుగుకి దారిలో మా స్థానిక గైడ్ ఎలీనా ఎక్కింది. బస్ కొద్ది దూరం వెళ్ళాక టొలెడో గేట్ దగ్గర ఆగింది. అది పది నిమిషాల ఫోటో స్టాప్. గైడ్ చెప్పింది.

"దీన్ని 1812లో ఆరంభించి 1827లో పూర్తి చేసారు. ఇది ఫిలిప్ - 4 సమయంలో గోడల మధ్య గల 19 సిటీ గేట్స్‌లో ఒకటి."


మా స్థానిక గైడ్ ఎలీనా

దానిపైన అర్ధచంద్రాకారపు వంపు గల పెద్ద ద్వారం ఉంది. దానికి అటు, ఇటు దీర్ఘచతురస్రాకారపు చిన్న ద్వారాలు ఉన్నాయి. వీటి పైభాగంలో గోడ మీద తెల్లటి పాలరాతి శిల్పాలు ఉన్నాయి. నాలుగున్నరకి అక్కడ నించి మా బస్ బయల్దేరింది. కొద్దిసేపట్లో బస్ చిన్నకొండ మీదికి ఎక్కుతూంటే కింద టాగస్ నది చిన్న కాలువలా కనిపించింది. ఈ నది పోర్చుగల్ దేశంలోని లిస్బన్‌లో అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది.

"టొలెడోలోని సిటీ వాల్స్‌ని అరబ్బులే నిర్మించారు. వాటిలో పన్నెండు వేలమంది ప్రజలు నివశించేవారు. బయట ఎనభై ఐదు వేలమంది జీవించేవారు. ప్రస్థుతం ఈ ఇళ్ళు వాడకంలో లేవు" గైడ్ చెప్పింది.

పైకి చేరుకున్నాక బస్ దిగి ఓ తోటలోకి నడిచాం. అదికూడా పది నిమిషాల ఫోటో స్టాప్. ఎలీనా ఓ చెట్టుని చూపించి అదేం చెట్టని అడిగింది. ఎవరూ చెప్పలేకపోయారు.

"బాదం చెట్టు"

అక్కడ ఆలివ్ చెట్లు కూడా చాలా ఉన్నాయి. కొన్ని ఫోటోలు తీసుకుని కాలినడకన పక్కనే ఉన్న విక్టోరియో మేచో మ్యూజియంలోకి వెళ్ళాం. అక్కడ విక్టోరియో మేచో అనే ఆర్టిస్ట్ 1903 నించి 1965 దాకా సేకరించిన 91 శిల్పాలు, 48 పెయింటింగ్స్ ఉన్నాయి. శిల్పాల్లో మై బ్రదర్ మార్సెలో, ది మదర్, జిప్సీ టార్సో చాలా బావున్నాయి. జులై 1966లో మరణించిన విక్టోరియో విల్ ద్వారా విక్టోరియో మేచో ఫౌండేషన్‌ని సృష్టించి, తన బొమ్మలని రోకా తార్పేయ అనేచోట కొత్తగా తను డిజైన్ చేసిన మ్యూజియంలో పెట్టమని రాసాడు. అతని భార్య అజోలా దాన్ని అమలు చేసింది. మే 1976లో దీన్ని తెరిచారు. 1984లో మెయిన్‌టనెన్స్ సమస్యలతో మూసేసారు. జులై 1999లో తిరిగి తెరిచారు.



డామసీన్ ఆర్ట్



తర్వాతి స్టాప్, వర్కర్స్ స్టీల్ డామస్క్వినాడో. అక్కడ రకరకాల స్టీల్ కత్తులు, కత్తెరలు, కవచాలు, హేండీ క్రాఫ్ట్స్ నగలు తయారు చేస్తారు. డామసీన్ అంటే బంగారు లేదా వెండి దారాలని నల్లటి స్టీల్ మీద అలంకరణగా పొదిగా మూరిష్ కళ. అక్కడ పళ్ళాలు, చెవి రింగులు, గాజులు, పెద్ద పెండెంట్స్ చేస్తున్నారు. డమాస్కస్‌లో క్రీస్తు పూర్వమే ఈ రకం తయారీ ఉండటంతో దీనికి డామసీన్ అనే పేరు వచ్చింది. వాటిని ఎలా చేస్తారో లోపల మాకు డిమాన్‌స్ట్రేషన్ చేసారు. బయటి షాప్‌లో అమ్ముతున్నారు. ఇది టొలెడోలో ప్రఖ్యాతి చెందిన చేతి పరిశ్రమ. ప్రిజమ్ బుక్స్ మేనేజర్ రవీంద్రనాథ్‌గారికి ఇవ్వడానికి ఓ కీ చెయిన్‌ని కొన్నాను. జపాన్‌లోని క్యోటోలో కూడా ఇదే చేతి పరిశ్రమ ఉంది. ఇది ప్రాచీన ఈజిప్షియన్, గ్రీక్, రోమన్స్ నించి వచ్చిందని నమ్మకం. మూర్స్ (ఉత్తర ఆఫ్రికాకి చెందిన ముస్లిమ్స్) స్పెయిన్ పెనున్సిలాని జయించినప్పుడు క్రీ.శ 711లో తమతో ఈ కళని తెచ్చారు. వారు క్రీ.శ 1492 దాకా స్పెయిన్‌ని పాలించారు.

5.20కి దీపక్ రోల్ కాల్ తీసుకున్నాక తిరిగి బయలుదేరాం.

బస్ టొలెడో సిటీ సెంటర్లో ఆగింది.

"ఇది సిటీ సెంటర్. ఆ రోజులో ఈ మెయిన్ స్క్వేర్‌ని ముస్లిమ్స్ జంతువుల మార్కెట్‌గా ఉపయోగించేవారు." బస్ దిగాక ఎలీనా చెప్పింది.

"ఇక్కడ నించి 45 మీటర్ల దూరంలోని కెథడ్రిల్‌కి నడవాలి. వాకింగ్ టూర్‌కి రాలేని వారు బస్‌లోనే ఉండండి."

దీపక్ కోరాడు.



టొలెడో చర్చ్

కొందరు బస్‌లోనే ఉండిపోయారు. సన్న సందుల్లో ఎలీనా వెంట అంతా నడిచి సెయింట్ టోమ్ చర్చ్, శాంటా మారియాలా బ్లాంకా సినగాగ్, శాన్ వాన్ ద లాస్ రేయస్ చర్చ్‌లని లోపలికి వెళ్ళి చూసాం. అవన్నీ పురాతన చర్చ్‌లు. అతి పెద్ద తలుపులున్న మేరీస్ కెథడ్రిల్‌కి వెళ్ళాం. అది మూసేసి ఉంది. 587లో నిర్మించిన చర్చ్‌ని మూర్స్ మసీదుగా మార్చారు. 1226లో మూడవ ఫెర్డినాండ్ కాలంలో దీన్ని కెథడ్రిల్‌గా మార్చారు. 13వ శతాబ్దంలో మరోసారి ముస్లిం రాజులు దీన్ని మసీదుగా నిర్మించారు. ప్రస్తుతం అది చర్చ్‌గా మారింది. చర్చ్ ఆవరణలో ఆలివ్, పామ్ చెట్లున్నాయి. ఆరుగంటలకి ఆ కెథడ్రిల్ బెల్ టవర్ లోని చర్చ్

బెల్స్ మోగాయి ఆ బెల్స్ మోగాయి. ఆ బెల్స్ చూడటానికి పైకి వెళ్ళడానికి ప్రత్యేకంగా టిక్కెట్ ఉంది. చాలా పెద్ద లైన్ ఉంది.




''స్పెయిన్‌లోని పదమూడో శతాబ్దపు మూడు హై గోథిక్ కెథడ్రిల్స్‌లో ఇదొకటి. ఇది స్పెయిన్‌లో గోథిక్ స్టైల్‌లో మేగ్నం ఓపస్ అని చాలామంది అభిప్రాయం. టొలెడో గురించి చెప్తాను. ఇది స్పెయిన్‌లో టాగస్ నది ఒడ్డున సెంట్రల్ ఐబీరియాలో ఉన్న ఓ మునిసిపాలిటీ. దీన్ని ఇంపీరియల్ సిటీ అంటారు. కారణం ఐదో ఛార్ల్స్ సభ ఇక్కడే జరిగేది. క్రిస్టియన్స్, ముస్లిమ్స్, జ్యూస్(యూదులు) మూడు సంస్కృతుల కలయికైన ప్రదేశం కూడా. క్రీశ 542నించి 725దాకా విసిగోథిక్ రాజధాని. దీని తర్వాత రోమన్ సామ్రాజ్యం పడిపోయింది'' ఎలీనా చెప్పింది.

6.40కి బస్ ఎక్కి మేడ్రిడ్ బయలుదేరం. మేడ్రిడ్ చేరుకున్నాక దారిలో ఎలీనా దిగిపోయింది. ఎవరో కోరితే కేరీఫోర్ డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లో పర్చేజెస్‌కి ఆపారు. బిజీగా ఉన్న అందులో ఆరు ఎస్కలేటర్స్ ఉన్నాయి. అక్కడ నించి కర్రీ మసాలా (రెస్టరెంట్ హిందు) అనే రెస్టరెంట్‌కి చేరుకున్నాం. దాని యజమాని చండీఘర్ నించి వచ్చిన దినేష్ కుమార్ 2007లో దీన్ని తెరిచాడు. ఇతని అన్నయ్య నిన్న మేం వెళ్ళిన దివాలీ రెస్టరెంట్‌ని నడుపుతున్నాడు. వంటవాడు అబ్బాస్ పాకిస్థాన్ నించి వచ్చాడు. మెనూ కార్డ్ చూసాను. సమోసాలు ఐదున్నర నించి ఏడున్నర యూరోలు, సూప్ ఐదున్నర, తందూరి చికెన్ పదకొండున్నర, సంప్రదాయ ఇండియన్ మటన్, చికెన్ కర్రీలు పన్నెండు, నాన్ మూడు యూరోలు. రైస్ ఐదు, పలావ్ ఏడున్నర, బిర్యానీలు పన్నెండు నించి పంతొమ్మిది యూరోలు. సీ ఫుడ్ ఖరీదు మాత్రం ఇరవై యూరోలు దాకా ఉంది.

డిన్నర్‌లో జయదేవ్ కలిసాడు. బళ్ళారికి చెందిన ఇతనికి తెలుగు కూడా వస్తుంది. ఇతను క్రితం రోజు దుబాయ్‌లో ఫ్లైట్‌ని, ఈ రోజు సిటీ టూర్ కూడా మిస్సెయ్యాడు. ఎయిర్ పోర్ట్ నించి హోటల్‌కి ముప్పై యూరోలు టేక్సీకి చెల్లించి చేరుకున్నాడు. బెంగుళూరులో లాయరైన జయదేవ్ విడాకుల కేసులని చూస్తాడు.

నార్త్ ఇండియన్ డిన్నర్ అతనికి నచ్చలేదు. పెరుగు రబ్బర్లా ఉందని పారేసాడు. తనకి బాగా అలవాటైన సాంబార్ కాని, రసం కానీ లేదని వాపోయాడు. రాత్రి 9.06కి రోల్ కాల్ తర్వాత హోటల్‌కి బయలుదేరాం. దారిలో డిన్నర్‌కి రాకుండా కేరీఫోర్లో షాపింగ్ చేసిన ఓ జంటని పికప్ చేసుకున్నాం. మర్నాడు ఉదయమే ప్రయాణం కాబట్టి సామానంతా సర్దుకుని పదిన్నరకి పడుకున్నాం.

***(కొనసాగింపు వచ్చేనెలలో)***

Post your comments

www.anandbooks.com
www.telugubooks.in
***ప్రస్తుతం అందుబాటులో ఉన్న మల్లాదిగారి పుస్తకాల వివరాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి***